# P.R.T.U.

## ఉద్యోగ, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు

## హెల్త్‌కార్డులు – విధివిధానాలు–మార్గదర్శకాలు

రాష్ట్రములోని ప్రభుత్వ ఉద్యోగులకు, స్థానికసంస్థలలోని ప్రావిన్షియలైజ్డ్ గెజిటెడ్, నాన్‌గెజిటెడ్, క్లాస్–4 స్థాయి, ఉద్యోగ, ఉపాధ్యాయులకు, రెగ్యులర్ స్కేలు పొందుచున్న విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లు, విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్స్, కంటింజెంట్ మరియు వర్క్‌చార్జ్డ్ ఉద్యోగులకు, అలాగే సర్వీస్ పెన్షనర్స్‌కు, వారి ఆధారితులు లేక ఫ్యామిలీ పెన్షనర్లకు, పునర్నియామకము పొందిన సర్వీస్ పెన్షనర్లకు 1 నవంబరు 2012 నుండి ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నగదురహిత ఆరోగ్యకార్డులు **(CASH LESS HEALTH CARDS)** ను అమలు లోకి తెచ్చుటకు విధివిధానాలను, మార్గదర్శకాలను ఆరోగ్య వైద్యశాఖ **G.O.Ms. No. 184 & 186** తేదీ **14-8-2012** ఉత్తర్వుల ద్వారా విడుదల చేసినది.

ఈ ఉత్తర్వులు **CGHS (Central Govt Health Scheme), ESIS, Railways, RTC,** పోలీస్‌శాఖకు అమలుచేస్తున్న ఆరోగ్యభద్రతా పథకము క్రింద వచ్చు ఉద్యోగులకు, **Law Officers,** అడ్వకేట్ జనరల్స్‌కు, **State Prosecutors**కు ప్రభుత్వ ప్లీడర్లకు, పబ్లిక్‌ప్రాసిక్యూటర్లకు, ఫ్యామిలీ పెన్షనర్లపై ఆధారపడినవారికి, విడిగా ఉంటున్న పిల్లలకు, వర్తించవు. ఈ ఉత్తర్వుల స్థూలసారాంశమును అంశములవారీగా పరిశీలించుకొందాము.

### 1. హెల్త్‌కార్డుల ద్వారా ఆరోగ్య సంరక్షణ బాధ్యత :–

**Employees Health Care Fund Scheme(EHF)** అనే పథకమును అమలుచేసే బాధ్యత ఆరోగ్య శ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ **(AHCT)** కు అప్పగించబడింది. ఈ **Trust** కు ఏర్పాటుచేయబడిన **Steering Committee** కు **Chief Secretary** ఛైర్మన్‌గాను, ఆర్థిక, ఆరోగ్య వైద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలు, కుటుంబ సంక్షేమశాఖ, వైద్య విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, ఆంధ్రప్రదేశ్ వైద్యవిధాన పరిషత్,**(APVVP)** ట్రెజరీశాఖ కమీషనర్/డైరెక్టర్లు మరియు సాధారణ పరిపాలనాశాఖ గుర్తించిన ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు సభ్యులుగా ఉందురు. ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ **(AHCT)** ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మెంబర్–కన్వీనర్‌గా వ్యవహరిస్తూ మొత్తం పథకమును అజమాయిషీ చేస్తారు.

PRTU

### 2. EHF పథకము లక్ష్యము :–

ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లలకు మరియు వారి కుటుంబసభ్యులకు, ఫ్యామిలీ పెన్షనర్లకు నగదుతో పనిలేని ఆరోగ్యసంరక్షణ కల్పించడము ఈ పథకము లక్ష్యంగా నిర్ణయించబడింది. రాష్ట్రవ్యాప్తముగా విస్తరించియున్న **AHCT Network**లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో అల్లోపతి వైద్య సంరక్షణ కొరకు **inpatient** గా ఇవ్వబడును. **Out patient** గా దీర్ఘకాల చికిత్స అవసరమగు వ్యాధులను నోటిఫై చేసిన ప్రభుత్వ **Network** ఆసుపత్రుల్లోకి అనుమతించబడును. **EHF** కు అవసరమైన నిధులను 40% ఉద్యోగులు, పెన్షనర్లు చెల్లించే ప్రీమియం ద్వారా మిగిలిన 60% ప్రభుత్వమునుండి సమకూర్చబడును. ప్రస్తుతము అమలులోఉన్న **APIMA Rules 1972** స్థానములో ఈ పథకము ప్రవేశపెట్టబడినది. ఈ పథకములో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లు అందరు నిర్బంధముగా చేరాలి మరియు ప్రీమియం రూపేణా చందాలను విధిగా జీతాల బిల్లుల ద్వారా చెల్లించాలి.

### 3. ఈ స్కీమ్‌లో ఎవరు సభ్యులుగా చేరవచ్చు?

ఈ స్కీమ్ వర్తించు ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లు అందరు **EHFS** లో తప్పనిసరిగా సభ్యులుగా చేరవలెను. భార్య, భర్తలిరువురు ప్రభుత్వ ఉద్యోగులైతే ఇద్దరూ ఈ స్కీమ్‌లో సభ్యులుగా విధిగా చేరాలి. అయితే వారి విడి విడి ఆధారితుల జాబితాలో సారూప్య సభ్యులు ఉండరాదు**(No duplication of dependent family members at the time of enrolement).**

### 4. ఉద్యోగివేతనస్కేలును బట్టి వార్డులు కేటాయింపు మరియు ప్రీమియం నిర్ధారణ:–

ఉద్యోగవర్గాలు 2010 **RPS** లో పొందుతున్న వేతనస్కేళ్ళ ఆధారంగా మూడు గ్రూపులుగా విభజించబడుదురు. ఈ గ్రేడ్‌ల ప్రకారము **APIMA Rules 1972** పరిధిలో ఆసుపత్రులలో వార్డులు కేటాయించబడును. ప్రతినెలా జీతములో మినహాయించవలసిన ప్రీమియం నిర్ణయించుటకు సంబంధించిన ఉత్తర్వులు త్వరలో వెలువడును.

| గ్రూప్ | గ్రేడ్ | వేతనస్కేలు | | ప్రతిపాదిత నెలసరిప్రీమియం | వార్డు |
|---|---|---|---|---|---|
| 1. | గ్రేడ్ **I to XI** | 6700-20110 నుండి 11900-31550 వరకు | | రూ. 100/- | జనరల్ |
| 2. | గ్రేడ్ **XII to XXIII** | 11530-33200 నుండి 21820-48160 వరకు | | రూ. 120/- | సెమిప్రైవేట్ |
| 3. | గ్రేడ్ **XXIV to XXXII** | 23650-49360 నుండి 44740-55660 వరకు | | రూ. 150/- | ప్రైవేట్ |

### 5. ఈ స్కీమ్‌ద్వారా ఆరోగ్య సంరక్షణ ఉద్యోగి కుటుంబసభ్యులలో ఎవరెవరికి వర్తించును? కుటుంబములో సభ్యులెవరు?

- ✦ ఉద్యోగి/పెన్షనర్ పై జీవనోపాధి కొరకు పూర్తిగా ఆధారపడిన కన్న తల్లిదండ్రులు గాని లేదా పెంపుడు తల్లిదండ్రులలో ఎవరో ఒక జంటను మాత్రమే అనుమతించబడును.
- ✦ పురుష ఉద్యోగి/సర్వీస్‌పెన్షనర్ విషయంలో చట్టబద్ధముగా పెళ్ళాడిన ఒక భార్య మరియు ఆ భార్యపై ఆధారపడిన తల్లిదండ్రులు.
- ✦ స్త్రీ ఉద్యోగిని/సర్వీస్ పెన్షనర్ అయితే ఆమెపై ఆధారపడిన భర్త మరియు అతనియొక్క తల్లిదండ్రులు.
- ✦ పూర్తిగా ఆధారపడిన స్వంతపిల్లలే కాక, సవతి మరియు పెంపుడు బిడ్డలతో సహా ఆధారపడిన 25 సం॥లోపు పిల్లలందరు.ఆడపిల్లలైతే వయస్సుతో నిమిత్తము లేకుండా వారు నిరుద్యోగులు, అవివాహితులు లేక విధవరాండ్రు లేక విడాకులు పొందిన లేక భర్తచే వదిలి వేయబడిన**(deserted)**వారు అయి ఉండాలి. అదే మగపిల్లలైతే 25 సం॥లోపు నిరుద్యోగులు లేక వయస్సుతో నిమిత్తము లేకుండా ఉద్యోగమునకు పనికిరాని విధముగా అంగవైకల్యము కలవారు అయి ఉండాలి.

### 6. చికిత్సకాలమును ఎట్లు పరిగణిస్తారు?

దీర్ఘకాల వ్యాధులతో సహా అన్నిరకాల వ్యాధులకు ఆసుపత్రిలో రిపోర్టు చేసిన మొదటి తేదీనుండి ఆసుపత్రి విడిచిన తరువాత 10 రోజుల వరకు అగు అన్నిరకాల వైద్యఖర్చులు(మందులు, పరీక్షలు, స్కానింగ్‌లు, రూమ్‌చార్జీలు మొ॥నవి) సంబంధిత వ్యాధి చికిత్స ప్యాకేజీలో చేర్చబడును. అంబులెన్సులో ఇంటివద్దకు చేర్చు ఖర్చు కూడ ప్యాకేజీలో ఇమిడి ఉండును. ఈ పథకము ప్రవేశపెట్టుటకు పూర్వమే ఉన్న వ్యాధులకు కూడా ఈ పథకములో చికిత్సకు అనుమతించబడును.

### 7. వైద్యఖర్చు పరిమితి:–

ఒక కుటుంబములోని సభ్యులందరికి కలిపి సం॥నకు గరిష్టముగా రూ. 3 లక్షల వరకు అగు ఖర్చుకు హెల్త్‌కార్డు ద్వారా అనుమతించబడును. ఈ పథకములో రూ. 175 కోట్ల రూపాయలు **Buffer Amount** (ముందస్తు మొత్తము)గా ప్రభుత్వ వాటా ఉంచబడినది. రోగతీవ్రతను బట్టి కుటుంబమునకు రూ. 3 లక్షలకు మించికూడ అనుమతించబడుటకు ఈ **Buffer Amount** ను ఉపయోగించెదరు.

# P.R.T.U.

**8. హెల్త్‌కార్డులు ఎట్లు జారీచేస్తారు?**

ఉద్యోగులు, పెన్షనర్లు, సర్వీస్ పెన్షనర్లు అందరినీ ఈ పథకములో విధిగా చేర్చి హెల్త్‌కార్డులు అందచేయుటకు డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ మరియు అకౌంట్స్ (DTA) వారికి, ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ వారికి ఈ ఉత్తర్వులలో సూచనలు ఇవ్వబడినవి.

- ఉద్యోగులు, సర్వీస్‌పెన్షనర్లు ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్‌నిర్వహించ బడే వెబ్‌సైట్‌లోని **HRMS-ES** ద్వారా **online**లో దరఖాస్తులను **e-form** ద్వారా ది. 10-9-2012 నుండి సమర్పించవలెను. ట్రెజరీ వారు ఇచ్చిన 7 అంకెల జీతాల ఐడి నెంబరును యూజర్ ఐడిగా ఉపయోగించుకొని లాగిన్ అవవచ్చును. పాస్‌వర్డ్‌ను మొదటిసారి డ్రాయింగ్ ఆఫీసర్ నుండి పొందాలి. ఆ తదుపరి పాస్‌వర్డ్‌ను మార్చుకొని దానిని ఇకపై ఉపయోగించుకోవాలి. అవసరమైనప్పుడు పాస్‌వర్డ్‌ను మార్చుకొనవచ్చును. ఈ దరఖాస్తుతో పాటు తన మరియు కుటుంబసభ్యులందరి యొక్క ఆధార్‌కార్డు నెంబరు/ఎన్‌రోల్‌మెంట్ నెంబరు, డిజిటల్ పాస్‌పోర్ట్ ఫొటోలను(**ICAO compliant**) ఉద్యోగి సేవాపుస్తకములో పేరు, పుట్టినతేదీ, ఆఫీస్‌హెడ్ సంతకము ఉన్న పేజీలు (1 మరియు 2 లేక 4, 5 పేజీలు), స్కాన్‌చేసి ఇమేజిగా సమర్పించవలెను. రేషన్‌కార్డు ఉంటే దాని స్కాన్ కాపీ కూడా ఆన్‌లైన్‌లో సమర్పించవలెను. పంపిన తర్వాత అప్లికేషన్ నంబరును పొందవచ్చును. ప్రింట్‌అవుట్ నకలుపై ఉద్యోగి/పెన్షనర్ సంతకము చేసి దానిని కూడా స్కాన్‌చేసి **e-form**తో జతపరచి **online** లో పంపవలెను. తప్పుడు సమాచారము ఇచ్చినవారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకొనబడును.
- ఉద్యోగులైతే **e-form** ను డ్రాయింగ్ ఆఫీసర్‌కు, పెన్షనర్ లేక ఫ్యామిలీ పెన్షనర్ అయినచో **STO** లేక **APPO** కు పంపవలెను.
- **DDO/STO/APPO** లు **e-form** లో వారి దరఖాస్తులోని సమాచారమును **validate** చేసి **application** ను **register** చేస్తారు. చిన్నచిన్న తప్పులుంటే వారే సవరణలు చేయవచ్చు. సమాచారములో పెద్దపెద్ద పొరపాట్లు లేక తేడాలుంటే ఉద్యోగి/పెన్షనర్‌కు సవరణ కొరకు త్రిప్పి పంపవచ్చును. **DDO/STO/APPO** లు దరఖాస్తును **online**లో **accept/reject** చేసిన విషయము **SMS** ద్వారా ఉద్యోగి/పెన్షనర్‌కు తెలియచేయబడును.
- **DDO/STO/APPO**లు కంప్యూటర్ పరిజ్ఞానములేని ఉద్యోగుల/పెన్షనర్ల దరఖాస్తులను వారే స్వయముగా సదరు ఉద్యోగి/పెన్షనర్ సహకారముతో **online** లో పంపవచ్చును.
- ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్(**AHCT**) వారికి ప్రతి ఉద్యోగి/పెన్షనర్/ఫ్యామిలీపెన్షనర్ ఈ పథకలబ్ధిదారులందరిపేర్లు వివరములు ఫొటోలను కలిగిఉండుకార్డును జారీచేయు అధికారము ఇవ్వబడినది. ఈ కార్డులో ఉన్నలబ్ధిదారులకు మాత్రమే ఈపథక ప్రయోజనములు వర్తించును.
- పౌరసరఫరాలశాఖ కమీషనర్‌ను ఆధార్‌కేంద్రాలు, అన్ని జిల్లా, డివిజన్, మండల కేంద్రాలలో ఏర్పరచి, ఉద్యోగులు మరియు పెన్షనర్లు ది. 20-10-2012 లోగా "ఆధార్/ఎన్‌రోల్‌మెంట్ నెంబర్" పొందుటకు తగు ఏర్పాట్లు చేయాలని ఈఉత్తర్వులలో పేర్కొనబడినది. ఆధార్‌లో నమోదైన కుటుంబసభ్యులవ్రేలి ముద్రలు, ఫొటోలు మొదలగు సమాచారమును **State Data Centre**కు పౌరసరఫరాశాఖ కమీషనర్ ఆన్‌లైన్‌లో బదిలీ చేయవలసియున్నది.

**9. AHCT ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చేపట్టవలసిన ముందస్తు చర్యలు :-**

ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ క్రింద పేర్కొనబడిన ముందస్తు చర్యలు తీసుకొనవలసినదిగా ఈ ఉత్తర్వులలో ఆదేశించబడినది.

- **EHF** పథకము లబ్దిదారులందరికి అన్నివ్యాధుల నిర్మూలనకు అవసరమైన ఖర్చుకు సంబంధించిన ప్యాకేజీలను ఆమోదించవలసి యున్నది.
- ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ చికిత్స ద్వారా నయమయ్యే వ్యాధులను ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్సకు **reserve** చేయాలి.
- నిర్ధారించిన వ్యాధులకు అగు చికిత్సను పొందుటకు **AHCT** ఈ పథకమును "ఆరోగ్యశ్రీ ఆరోగ్యపథకము" అనుసరించే పద్ధతిలో నేరుగా అమలుచేయాలి. **Listout** చేసిన వ్యాధులనిర్మూలనకు అవసరమైన ధరలను నిర్ణయించిన తరువాత అదనంగా కావలసిన ఆసుపత్రుల జాబితాను సిద్ధంచేయాలి.
- స్పెషలిస్ట్ డాక్టర్లను, నైపుణ్యము కల సిబ్బందిని, పరిపాలనా సిబ్బందిని, విజిలెన్స్ సిబ్బందిని కాంట్రాక్ట్‌పద్ధతిలో నియమించుకొనుటకు చర్యలు చేపట్టాలి.
- హైదరాబాద్‌లోని మార్క్‌ఫెడ్ భవనములో ఆఫీస్ ఏర్పాటుచేయాలి.
- ఉద్యోగి/పెన్షనర్ ఆసుపత్రిలో చేరిన 12 గంటలలోపు ప్రీ ఆథరైజేషన్ పూర్తిచేయుటకు అవసరమైన చర్యలు చేపట్టాలి.

**ఈ పథకము అమలుకు శాఖాధిపతులకు సూచనలు :-**

- అన్ని డిపార్ట్‌మెంట్ల డైరెక్టర్లు తమ తమ పరిధిలోని ఉద్యోగులందరు ఈ పథకములో ఎన్‌రోల్ అయ్యారా? లేదా? హెల్త్‌కార్డులు అందినవా? లేవా? అని పర్యవేక్షణ చేయాలి. మంజూరైన పోస్టులలో పనిచేయుచున్న ఉద్యోగులకు మాత్రమే హెల్త్‌కార్డులు అందేవిధముగా క్రింది అధికారులను అప్రమత్తం చేయాలి.

**ఈ పథకములో PRTU గుర్తించిన ప్రధాన అసంబద్ధములు:-**

- గ్రాంట్‌ఇన్‌ఎయిడ్ ద్వారా జీతాలు పొందుచున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు, సేవలు ప్రొవిన్షియలైజ్ కాని స్థానిక సంస్థలలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు కూడా ఈ పథకము ద్వారా కవరేజి జరిగేటట్లు ఉత్తర్వులు ఇవ్వాలి..
- కొన్ని వ్యాధుల చికిత్సను ప్రభుత్వ ఆసుపత్రులలో మాత్రమే పొందవలసి ఉన్నది. ప్రభుత్వరంగ ఆసుపత్రులపైనున్న అపనమ్మకముతో "హెల్త్‌కార్డు ఉన్నను" ప్రైవేట్ ఆసుపత్రులలోనే స్వంతఖర్చుతో వైద్యము చేయించుకోవలసివచ్చును. అందువలన అన్నిరకాల వ్యాధులకు ఆరోగ్యశ్రీనెట్‌వర్క్‌లోని ఏ ఆసుపత్రులలోనైనా వైద్యము చేయించుకొనే అవకాశము ఇవ్వాలి.
- ఉద్యోగి పనిచేయుచున్న జిల్లాలోనే కాక రాష్ట్రములో **AHCT network** ఉన్న తమ ఇష్టమొచ్చిన ఆసుపత్రిలో వైద్యము చేయించుకొనే ఐచ్ఛికత కలిగిఉండాలి. అవసరమైతే పొరుగు రాష్ట్రములలో కూడా ఆసుపత్రులను గుర్తించాలి.
- ప్రస్తుతము పేదప్రజలకు అమలవుతున్న ఆరోగ్యశ్రీ వైద్యచికిత్సతో వారు పడుతున్న ఇబ్బందులు ప్రభుత్వ ఉద్యోగులకు కలుగకుండా **AHCT** ను సంస్కరించాలి. ఆసుపత్రులలో ద్వితీయశ్రేణి పేషెంట్లుగా పరిగణించబడకుండాచూడాలి.
- ఎక్కువ ప్రీమియం చెల్లించగోరువారికి గరిష్టపరిమితిని రు. 3లక్షలకు పైబడి పెంచే అవకాశము ఇవ్వాలి.
- **Follow-up** సంగతి ఈ ఉత్తర్వులలో స్పష్టముగా ప్రస్తావించబడలేదు. ఉద్యోగి ఆసుపత్రినుండి విడుదలైన 11వరోజునుండి 1 సం॥ వరకు అదే ఆసుపత్రిలో ఉచితముగా **investigation, Diagnation, Check-up** పొందే అవకాశము ఉండాలి.
- పథకము అమలైన తేదీనుండి తరచుగా ట్రస్టు సమావేశములు నియమబద్ధముగా జరిపి, పథకముయొక్క అమలుతీరుతెన్నులను సమీక్షించాలి. లోపాలను సవరించుటకు తక్షణమే స్పందించాలి.
- **NIMS, RIMS, SVIMS** లాంటి ప్రభుత్వరంగ వైద్య సంస్థలలో చికిత్స పొందుటకు అవకాశము ఉండాలి.

హెల్త్‌కార్డుల పథకము నిరంతరము మార్పులకు అవకాశము ఉండే పథకము. ఆరంభములో కొన్నిలోపాలు కనిపించినా, పథకము మంచిదికాదని అనుకొనకూడదని విజ్ఞప్తి. ఈ పథకము ఎట్టి వివక్షత లేకుండా వేతనజీవులందరకు నాణ్యమైన వైద్యచికిత్స అందే విధముగా ఎప్పటికప్పుడు **PRTU** సమీక్షల ద్వారా సవరించుకొందాము.

**అభినందనలతో**
**సి.వి.యస్. మణి, సెల్ నెం. 98494 70886**

PRTU